## 22వ అధ్యాయం

## ٢٢ - بَابُ الْوَدِيعَةِ

# అమానతు (అప్పగింత)

823. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ (రహ్మ.లై) తన తండ్రి నుండి, ఆయన తన తాత గారి నుండి సంగ్రహించిన దాని ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరైనా ఒకరి వద్ద ఏదైనా వస్తువును అమానతు (అప్పగింత)గా భద్రపరిస్తే ఆ వస్తువును భద్రపరచిన వ్యక్తిపై ఎలాంటి పూచీ లేదు. (ఇబ్నె మాజా దీనిని ఉల్లేఖించారు - దీని పరంపర బలహీనమైనది)

(٨٢٣) عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ، عَنْ أَبِيهِ، عَنْ جَدِّهِ، عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ أُودِعَ وَدِيعَةً فَلَيْسَ عَلَيْهِ ضَمَانٌ». أَخْرَجَهُ ابْنُ مَاجَهْ، وَإِسْنَادُهُ ضَعِيفٌ.

దానధర్మాల (సదఖాల) పంపిణీకి సంబంధించిన అధ్యాయం ఇంతకుముందే 'జకాత్ పుస్తకం' చివరిలో వచ్చేసింది. 'ఫై' మరియు 'యుద్ధప్రాప్తి' పంపకాలను వివరించే అధ్యాయం జిహాద్ పుస్తకం ఆఖరిలో రానున్నది -ఇన్‌షా అల్లాహ్!

وَبَابُ قِسْمِ الصَّدَقَاتِ تَقَدَّمَ فِي آخِرِ الزَّكَاةِ، وَبَابُ قِسْمِ الْفَيْءِ وَالْغَنِيمَةِ يَأْتِي عَقِبَ الْجِهَادِ إِنْ شَاءَ اللَّهُ تَعَالَى.

### సారాంశం

ఈ హదీసు 'జయీఫ్'గా పేర్కొనబడింది. ఎందుకంటే హదీసును అందజేసిన వారిలో ఒకరైన ముసన్నా బిన్ సబాహ్‌ను ఇమామ్ అహ్మద్ - నసాయి వంటివారు పరిగణనలోకి తీసుకోవటం లేదు. అయితే ముసన్నా మంచివారనీ, అందుచేత ఆయన అందజేసిన హదీసును పొందు పరచవలసిందేనని, దానిని త్యజించరాదని ఇబ్నె మొయిన్ వక్కాణించారు.

అమానతు (అప్పగింత)గా వస్తువును భద్రపరచిన వ్యక్తిపై ఎలాంటి పూచీ (బాధ్యత) లేదన్న విషయంలో అత్యధిక మంది పండితుల మధ్య ఏకాభిప్రాయం ఉంది. కాని వస్తువును అప్పగింతగా పెట్టే సమయంలో వస్తువు యజమాని గనక పూచీ షరతు పెట్టినట్లయితే అట్టి పరిస్థితిలో భద్రపరచిన వ్యక్తిపై పూచీ బాధ్యత ఉంటుందని హసన్ బస్రీ (రహ్మ.లై) అభిప్రాయపడ్డారు.